Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10


శుక్రవారం, మే 23, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## గుల్జార్ హౌస్ ప్రమాదానికి కారణం ఇదే సన్నని మార్గం.. ఊపిరాకపోవడమే కారణం

హైదరాబాద్, మే 22 : హైదరాబాద్ నగరంలోని చార్మినార్‌కు అత్యంత సమీపంలో గుల్జార్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన

(మిగతా 2వ పేజీలో)





# 'కవిత లేఖ' కలకలం

**ఎల్కతుర్తి సభపై ఫీడ్‌బ్యాక్ పేరిట పలు అంశాల ప్రస్తావన...**

**సభ నిర్వహణ, కేసీఆర్ ప్రసంగాన్ని విశ్లేషిస్తూ సాగిన లేఖ**

**లేఖ కాదు.. సూచన అంటున్న సన్నిహితులు**



హైదరాబాద్: ఎల్కతుర్తిలో గత నెల 27న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన స్పందన, తన తండ్రి కేసీఆర్ ప్రసంగం తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసినట్లుగా చెప్తున్న లేఖ పార్టీలో కలకలం రేపుతోంది. అమెరికాలో తన కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్లిన కవిత శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. కవిత హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాతే లేఖ అంశంపై స్పందించే అవకాశముంది. అయితే కవిత రాసింది లేఖ కాదని, తన అభిప్రాయాలతో రాసిన నోట్ మాత్రమేనని ఆమె సన్నిహిత వర్గాలు చెప్తున్నాయి. రజతోత్సవ సభపై కేసీఆర్‌కు ఫీడ్‌బ్యాక్ ఇచ్చేందుకు తయారుచేసుకున్న నోట్స్ బయటకు ఎలా లీక్ అయిందనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. ఎల్కతుర్తి సభ పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. అందరూ మీ (కేసీఆర్) ప్రసంగం చివరి వరకు ఆసక్తిగా విన్నారు. ఆపరేషన్ కగార్, రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలు, పహల్గామ్ అమరులకు నివాళి, ప్రసంగంలో రేవంత్ పేరును ప్రస్తావించకపోవడం అందరికీ నచ్చాయి. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అనే విషయాన్ని బలంగా చెప్తారని ఆశించారు. ప్రసంగంలో మరింత పంచ్ ఉండాలని నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు. పోలీసులను హెచ్చరించడంపై మంచి స్పందన వచ్చింది. తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ గీతం మార్చడంపై మీరు స్పందిస్తారని అనుకున్నారు. వక్ఫ్ బిల్లు, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ మీద మాట్లాడితే బాగుండేది.

బీజేపీపై మీరు రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడటంతో భవిష్యత్తులో బీజేపీతో పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలకు తావు ఇచ్చినట్లు అయింది. బీజేపీతో ఇబ్బంది పడిన తాను కూడా ఇదే అంశాన్ని కోరుకున్నా. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయిన వారు బీజేపీ మనకు ప్రత్యామ్నాయమవుతుందని అనుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోవడంతో బీజేపీకి మనం సాయం చేశామనే కోణాన్ని కాంగ్రెస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు కూడా మిమ్మల్ని కలవడం సాధ్యం కావడం లేదనే అభిప్రాయంతో ఉన్నారు. దయచేసి అందరికీ చేరువకండి.



# నాంపల్లి కోర్టుకు రేవంత్ హాజరు

హైదరాబాద్, మే 22 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాంపల్లి కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల విచారణ నిమిత్తం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు ఇవాళ హాజరయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరు కావడం ఇది రెండోసారి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించి హైదరాబాద్ బేగంబజార్, నల్గొండ టూ టౌన్, మెదక్ జిల్లా కౌడిపల్లి పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో వ్యక్తిగతంగా న్యాయమూర్తి ముందు హాజరైన రేవంత్ రెడ్డి తన వాదనను వినిపించారు. తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని, పోలీసులు చెబుతున్నవి అవాస్తవాలని కోర్టుకు తెలిపారు. తాను ఎక్కడా ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసుకుంది. ఈ కేసుల్లో జూన్ 12న నాంపల్లి స్పెషల్ కోర్టు తీర్పు ప్రకటించనుంది. ముఖ్యమంత్రి కోర్టుకు హాజరుకావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టు హాల్ దగ్గరకు ఇతరులను

(మిగతా 2వ పేజీలో)

# 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్




**హైదరాబాద్, మే 22, (వాయిస్ టుడే)**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడానికి జాబ్ క్యాలెండర్‌ను రీషెడ్యూల్ చేస్తూ కసరత్తు చేపట్టింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. పోలీస్, ఇంజినీరింగ్, గ్రూప్–3, గ్రూప్–4, మరియు ఇతర డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను సమీక్షించి, దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి రీషెడ్యూల్ చేస్తోంది. ఈ క్రమంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి, నోటిఫికేషన్ల జారీకి సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో పారదర్శకత మరియు వేగవంతమైన రిక్రూట్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ ఉద్యోగాల భర్తీ ద్వారా రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, నిరుద్యోగ సమస్యను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### శాఖల వారీగా ఉద్యోగాల వివరాలు

ప్రభుత్వం భర్తీ చేయనున్న 27 వేల ఉద్యోగాలు వివిధ శాఖలకు సంబంధించినవి. ఈ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్ శాఖ: సుమారు 14 వేల ఉద్యోగాలు. ఇందులో కానిస్టేబుల్, సబ్–ఇన్‌స్పెక్టర్ వంటి పోస్టులు

(మిగతా 2వ పేజీలో)

# లేఖలు రాసి దులుపుకోవడం కాదు.. బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి

**ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో చూడండి**

**జమ్మికుంట-రైల్వే స్టేషన్ ను "అమృత్ భారత్"లో చేరుస్తాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్**




కరీంనగర్ : ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా కరీంనగర్ సహా 103 రైల్వే స్టేషన్ల ప్రారంభం అయ్యాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరు. మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగన్ నుండి

(మిగతా 2వ పేజీలో)

# 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలి

**: ఉప ముఖ్యమంత్రి భట్టి**



హైదరాబాద్ : హైదరాబాదులో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం, ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి బ్యాంకింగ్ రంగం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి పథకం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకానికి 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపేనా ఇస్తున్నది. చదువుకొని ప్రజ్ఞ పాటవాలు మేధస్సు కలిగిన యువతను ఖాళీగా వదిలేస్తే సమాజానికి మంచిది కాదు. అందుకని వారిని ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర జిడిపి పెరిగే విధంగా ఈ పథకం రూపకల్పన చేశాం . జూన్ రెండున ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తున్నాం. నిర్దేశించుకున్న ఈ లక్ష్యాన్ని అనుకున్న సమయంలోగా చేరుకోవడానికి బ్యాంకర్లు తగిన తోడ్పాటు అందించాలి. అన్ని బ్యాంకుల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నది. ఇందులో ఉద్యానవన పంటలకు పెద్దపీట వేస్తున్నది. ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం . 21 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీకి సంబంధించిన డబ్బులను బ్యాంకుల్లో జమ చేశాం. రైతు భరోసా ద్వారా

(మిగతా 2వ పేజీలో)

మొదటిపేజీ తరువాయి)

## నాంపల్లి కోర్టుకు రేవంత్ హాజరు

అనుమతించలేదు. ఈ కేసులు నమోదైన సమయంలో రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. ఇదిలా ఉండగా.. గతంలో కూడా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. ఏప్రిల్ 2024లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల విచారణ నిమిత్తం ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఇది ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత కోర్టుకు హాజరుకావడం రెండోసారి. న్యాయమూర్తి వాంగ్మూలం రికార్డ్ చేసి తీర్పు రిజర్వ్ చేసిన అనంతరం రేవంత్ కోర్టు హాల్ నుంచి వెళ్లిపోయారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు గతంలో పరువు నష్టం దావా వేశారు. భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన ఒక కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యాఖ్యలు బీజేపీ పరువుకు నష్టం కలిగించేవిగా ఉన్నాయని పేర్కొంటూ.. కాసం వెంకటేశ్వర్లు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు.కాసం వెంకటేశ్వర్లు తన ఫిర్యాదుతో పాటు, రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను కోర్టుకు సమర్పించారు. రేవంత్ రెడ్డిపై ఈ కేసు నమోదైన సమయంలో ఆయన తెలంగాణ పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. రేవంత్ రెడ్డి తనపై నమోదైన ఈ పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ ఇటీవల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, హైకోర్టు కొన్ని సందర్భాల్లో రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చినా.. ట్రయల్ కొనసాగింపును నిలిపివేయడానికి నిరాకరించింది.

## లేఖలు రాసి దులుపుకోవడం కాదు.. బుల్లెట్ దిగిందా? లేదా? చూడండి

హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని, అయితే రద్దీ, సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు, చట్టం అమలును మరింత బలోపేతం చేసేందుకు ఈ భర్తీ కీలకం. ఇంజనీరింగ్ శాఖ: 2 వేల పోస్టులు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక ప్రాజెక్టులకు ఇంజనీర్ల నియామకం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. గ్రూప్-3 మరియు గ్రూప్-4: వెయ్యి పోస్టులు. ఈ రెండు విభాగాలకు సిలబస్, అర్హతలు ఒకే విధంగా ఉండటంతో, ఒకే పరీక్ష ద్వారా ఈ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (జీపీవో): 7 వేల జనరల్ పర్పస్ ఆఫీసర్ (జీపీవో) పోస్టులు. వివిధ శాఖల్లో అడ్మినిస్ట్రేటివ్ అవసరాలను తీర్చడానికి ఈ పోస్టులు కీలకం.

**గ్రూప్-3, గ్రూప్-4 కోసం ఒకే పరీక్ష**

గ్రూప్-3, గ్రూప్-4 పోస్టులకు సంబంధించిన సిలబస్, అర్హతలు సమానంగా ఉండటం వల్ల, ఈ రెండు విభాగాలకు ఒకే పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నిర్ణయం అభ్యర్థులకు సౌలభ్యం కల్పించడమే కాకుండా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ పరీక్షలో అభ్యర్థులు ఒకే సిలబస్ ఆధారంగా రెండు విభాగాలకు అర్హత సాధించే అవకాశం ఉంటుంది, దీనివల్ల సమయం, వనరులు ఆదా అవుతాయి. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పర్యవేక్షించనుంది. నోటిఫికేషన్లు జారీ అయిన తర్వాత, అర్హతలు, సిలబస్, పరీక్షల తేదీల వివరాలను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించనుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఆన్‌లైన్ అప్లికేషన్ విధానం, డిజిటల్ హాల్ టికెట్లు, మరియు ఫలితాల ప్రకటనలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి. అదనంగా, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించబడతాయి. ఈ 27 వేల ఉద్యోగాల భర్తీ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగాల భర్తీ వల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, అదే సమయంలో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలి

రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నాం. రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తున్నది. అడవిలో అనాదిగా ఇబ్బందులు పడుతున్న అడవి బిడ్డల జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాస పథకం తీసుకొచ్చింది. 12600 కోట్ల రూపాయలతో అటవీ ప్రాంతంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొంది ఉన్న ఆరు లక్షల 70 వేల ఎకరాలను సౌర విద్యుత్తు ద్వారా సాగులోకి తీసుకువచ్చే నూతన పథకాన్ని ప్రారంభించాం.

మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నది ఈ ఏడాది మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు 20,000 కోట్ల పైగా ఇచ్చాం. రానున్న ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది

వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు మహిళలు వ్యాపారం చేసుకోవడానికి కావలసిన అనేక మార్గాలను కూడా ప్రభుత్వమే చూపిస్తున్నది ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టిసి సంస్థలో అద్దెకు నడిపించడం, మహిళలతో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయించడం లాంటి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చి 2030 సంవత్సర నాటికి రాష్ట్రంలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక ప్రకారం గా ముందుకు వెళ్తున్నాం . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవ వనరులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ముందుకు వెళుతున్నదని అన్నారు.

విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ప్రోత్సహిస్తూ విద్యావంతులైన మానవ వనరులను పెద్ద ఎత్తున ఈ సమాజానికి అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం పరిశ్రమల్లో పనిచేయడానికి కావలసిన ట్రైనింగ్ ఇందులో ఇప్పిస్తాం. ప్రభుత్వం మూసి పునర్జీవం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్నది. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన అనేక రకాలైన క్లస్టర్ తో పారిశ్రామికీకరణ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు.

# గుల్జార్ హౌస్ ప్రమాదానికి కారణం ఇదే
# సన్నని మార్గం.. ఊపిరాకపోవడమే కారణం

విషయం తెలిసిందే. మృతుల్లో 8మంది చిన్నారులు కావడంతో ఈ ఘటన మరింత కలచివేసింది. ప్రధాని మోదీ సైతం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇంతటి ఘోర ప్రమాదంపై వాస్తవాలను తేల్చేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం. మరోవైపు జాతీయ మానవహక్కుల కమిషన్ సైతం స్పందించి, విచారణకు ఆదేశించింది. అగ్నిమాపక,విద్యుత్ శాఖల నిపుణులతో కూడిన బృందాలతో ఫోరెన్సిక్ టీమ్ ప్రమాద ప్రాంతాన్ని ఆధినంలోకి తీసుకుని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. మూడు రోజులపాటు అగ్నిప్రమాదం జరిగిన గుల్జార్ హౌస్‌లో ఆధారాలను సేకరించి, వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడంతోపాటు, క్షేత్ర స్థాయిలో ప్రమాదానికి కారణాలపై అన్వేషించింది. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలను పరిశీలించిన తరువాత ప్రమాదానికి షార్ట్ సర్క్యూటేనని తేల్చినట్లుగా సమాచారం.నాగపూర్ నుంచి వచ్చిన ఫైర్ ఎక్స్‌పర్ట్ కమిటీ ఫైర్ డీజీకి ఇచ్చిన నివేదికలో పలు కీలక అంశాలను ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది. గుల్జార్ హౌస్‌లో అంతలా పొగలు వ్యాపించడానికి, భారీగా మంటలు వ్యాపించడానికి ప్రధాన కారణం గుల్జార్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కృష్ణా పెరల్స్ షాపులోని ఇన్వర్టర్ షార్ట్ సర్క్యూటే కారణమని తెల్చినట్లుగా సమాచారం. ఇన్వర్టర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి, ఆ మంటలు వేగంగాపైన ఉన్న గదులలోకి వ్యాపించడంతోపాటు , అస్థవ్యస్తంగా ఉన్న వైర్లు కాలిపోవడంతో విపరీతంగా పొగ చుట్టుముట్టినట్లుగా గుర్తించారు. మంటల తీవ్రత కంటే దట్టంగా వ్యాపించిన పొగను పీల్చడం వల్లనే ఊపిరాడక 17మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదంపై మొదటి నుంచి అనేక అనుమానాలు, ఎన్నో ప్రశ్నలు, పొంతనలేని వ్యాఖ్యలతో, ఏం జరిగుంటుందోననే ఉత్కంఠత సర్వత్రా నెలకొంది.ఈ ఘటనపై కేసునమోదు చేసిన ఫైర్ చార్మినార్ పోలీసులు , ప్రమాదానికి కారణాలు తెలపాలంటూ ఫైర్, ఓఎన్ జీసీ, జీహెచ్ ఎంసీ, విద్యుత్, ఫోరెన్సిక్ , పలు గ్యాస్ కంపెనీలకు లేఖలు రాశారు. ఇదిలా ఉంటే చార్మినార్ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం ఫిర్యాదుకు ముందు ఒకలా, తరువాత మరోలా విభిన్న వ్యాఖ్యలు చేశారు. మొదట షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదం కాదని విద్యుత్ శాఖ చెప్పడంతో మరింత ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే కొందరు విద్యుత్ కేబుల్ బాక్స్ నుంచి మంటలు వ్యాపించాయని, మరికొందరు కింద నుంచి మంటలు పైకి ఎగిసిపడ్డాయని, ఏసీ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలంటుకున్నాయని, మోతాదుకు మించి అక్రమ విద్యుత్ కనెక్షన్లు, పరిధి దాటిన విద్యుత్




వాడకం వల్ల ఇంత ప్రమాదం జరిగిందనే వాదనలు.ఇలా గత మూడు రోజులుగా అనేక సందేహాలు ,అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నాగపూర్ ఎక్స్ పర్ట్ కమిటీ ఇచ్చిన నివేదక ఓ క్లారిటీ తీసుకొచ్చినట్లయ్యింది. తాజాగా నాగపూర్ నిపుణుల కమిటీ చెప్పినట్లు కృష్ణా పెరల్స్ ,మోదీ పెరల్స్ ఈ రెండు షాపులూ , చార్మినార్ కు వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని ఉంటాయి. ఈ షాపులకు కూతవేటు దూరంలోనే చార్ మినార్ ఉంటుంది. ఈ రెండు షాపులపైన ఉన్న గదులలో మృతుల కుటుంబం నివాసముంటోంది. ఎవరైనా ఇంటిలోపలికి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా కృష్ణాపెరల్స్ షాపును ఆనుకుని ఉన్న షెట్టర్ మాత్రమే ఏకైక మార్గం. మంటలు కృష్ణా పెరల్స్ లోని ఇన్వర్టర్ నుంచి వ్యాపించడంతో పైన చిక్కుకున్నవారు బయటకు రావడానికి మరో మార్గం లేకపోవడం, ఉన్న షెట్టర్ దారిలో మంటలు వ్యాపించడంతో ప్రమాదం తీవ్రత, మృతుల సంఖ్య పెరిగినట్లుగా క్లారిటీ

## భారీవర్షాల హెచ్చరికతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల వర్షాలు కురుస్తున్నాయి ఇక వాతావరణ శాఖ తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని హెచ్చరికలు జారీ చేస్తుంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు తదితర విషయాల పైన వారితో మాట్లాడారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి.**

భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు పడుతున్న కారణంగా అలర్ట్ అయిన తెలంగాణ ప్రభుత్వం, ఎక్కడా జనజీవనానికి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**రైతులు వర్షాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.**

హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన వర్షాలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరో మూడు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా రైతాంగం వర్షాల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టండి,**

ధాన్యం కొనుగోలు కేంద్రాలు మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని రేవంత్ రెడ్డి సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇక చినుకు పడితేనే చిత్తడిగా మారే హైదరాబాద్ లొ వర్షం కారణంగా





రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

**భారీ వర్షాల హెచ్చరిక పంపిన బంగాళాఖాతం!**

**హైదరాబాద్ లోనూ అధికారులకు కీలక ఆదేశాలు**

ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ లకు కీలక ఆదేశాలు ఇచ్చారు. జిహెచ్ఎంసి పరిధిలో విద్యుత్, పోలీస్, హైడ్రా, జిహెచ్ఎంసి విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

## కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్
## చేసేదే చెప్తాం.. లేనిపోనిది చెప్పం మంత్రి..



నల్గోండ : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొననీ కేటీఆర్ కు రాజకీయం అంటే తెలవదు. తండ్రి చాటున కొడుకుగా వచ్చి కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి మాట్లాడుతుండు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది. పేదోడి ఇంట్లో సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఐదు లక్షలతో పేదోడికి ఇల్లు కట్టిస్తున్నామని అన్నారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిండు. పదేళ్ల నాటి నుండి ఎక్కడ పేదోడికి ఇల్లు కట్టలే. కట్టినా ఏ ఒక్కరికి ఇవ్వలే. తక్కువ సమయంలోనే ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్నాం.. మీరు 10 ఏళ్ల నుండి ఏం చేశారు. విద్యుత్ రంగంలో కూడా అప్పు చేసిన మీరు.. మేము గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ ద్వారా మోటార్లకు ఎలక్ట్రిసిటీ విద్యుత్ అందజేస్తున్నాం. అభివృద్ధిలో ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఎమ్మెల్సీలు కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 6000 కోట్లు ఆర్టీసీకి కట్టాం. ఇచ్చిన మాట ప్రకారం పేదోడికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రెండు లక్షల కోట్లు ఖర్చుపెట్టి పనికిరాని కాళేశ్వరం కట్టారు.. మూడు సంవత్సరాలు కట్టారు.. కట్టిన సంవత్సరానికి కూలిపోయింది. పదేళ్లు పట్టించుకోని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదంతోనే ఎస్ఎల్బీసీ లో ప్రమాదం జరిగింది. ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో మంత్రులు ముఖ్యమంత్రి 65 రోజులుగా సహాయక చర్యలు చేపట్టాం. అనుకూల వాతావరణ పరిస్థితులు సహకరించకపోవడంతో జరిగిన ప్రమాదంపై కూడా రాజకీయం చేయడం సరికాదు. మీ చెల్లి మీ నాన్న మీ బావ మీరందరూ కలిసి ముందుగా మీ పార్టీని చూసుకోండి. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎలా పాటుపడ్డారో ప్రస్తుతం మేము అలాగే ముందుకు వెళ్తున్నాం. గ్రామీణ నిరుద్యోగ యువకులకు రాజు యువ వికాసం కింద ఆదుకుంటున్నాం. తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2న ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. 119 ఇంటిగ్రేటెడ్ స్కూలు కట్టబోతున్నామని అన్నారు.



## కరోనా కేసులు.. అలెర్ట్ చేస్తున్న ప్రభుత్వాలు

విజయవాడ, హైదరాబాద్, మే 22 : కరోనా మహమ్మారి మళ్లీ కోరలు చాస్తోంది. సింగపూర్, హాంకాంగ్ వంటి దేశాల్లో పెరుగుతున్న కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. మన దేశంలోనూ కేసుల సంఖ్య మళ్ళీ స్వల్పంగా పెరుగుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. మే 12 నుంచి వారం రోజుల్లో 164 కొత్త కేసులు నమోదయ్యాయని చెప్పారు. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న కేసులకు %జీచీ%.1 వేరియంట్, దాని సంబంధిత ఉప-రకాలు కారణమని భావిస్తున్నారు. ఇది ఒమిక్రాన్ %దీూ%.2.86 కుటుంబానికి చెందినదని అంటున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. రేవంత్ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గాంధీ ఆస్పత్రిలో 30 పడకలతో కోవిడ్ వార్డ్ వార్డును ఏర్పాటు చేశారు. కోవిడ్ భయంతో అనవసరంగా ఆందోళనకు గురి కావొద్దని గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ వెల్లడించారు. కరోనాను ఎదుర్కొనేందుకు గాంధీ ఆసుపత్రిలో అన్ని ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఓపీ భవనం రెండో అంతస్తులో ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేశామని చెప్పారు.

కాగా, %జీచీ%.1 వేరియంట్ లక్షణాలు సాధారణంగా తేలికపాటివిగా ఉంటున్నాయి. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, అలసట వంటివి ప్రధాన లక్షణాలు. చాలా కేసుల్లో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని అదుపులో ఉంచడానికి అప్రమత్తంగా ఉంది. పర్యవేక్షణ, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ , %×జవీ=% ఫ్రేమ్‌ల ద్వారా నిఘా కొనసాగుతోంది. జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం కూడా కేసుల పెరుగుదలకు ఒక కారణం కావచ్చని ఆరోగ్య నిపుణులు భావిస్తున్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి వృద్ధులు, గర్భిణీలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించడం, తరచుగా చేతులు కడుక్కోవడం మరియు అవసరమైతే కోవిడ్-19 టీకా తీసుకోవడం వంటివి పాటించాలని అంటున్నారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భారత ఆరోగ్య శాఖ వెల్లడించింది.

# మరోమారు దాతృత్వం చాటుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం అంశంలో అసైన్మెంట్ భూమి లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల సొంత నిధులు అందజేత..**

**కార్యకర్త కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం..**



పటాన్చెరు : పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పటాన్చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం భూమి అంశంలో నష్టపోతున్న అసైన్మెంట్ భూమి లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అండగా నిలిచారు. గ్రామంలో ఆధునిక వసతులతో పాఠశాల నిర్మాణం పూర్తయితే నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది లభిస్తుందని భావించి సంబంధిత భూమి లబ్ధిదారులతో ఇటీవల చర్చించి... పాఠశాల నిర్మాణానికి భూమి అందించేలా వారిని ఒప్పించారు. ఈ మేరకు గురువారం గ్రామ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం ఆవరణలో గ్రామపుర ప్రముఖుల సమక్షంలో భూమి లబ్ధిదారులు జొన్నాడ మహేష్, జహంగీర్లకు 5 లక్షల రూపాయల చొప్పున..10 లక్షల రూపాయల సొంత నిధులు అందజేశారు. పాఠశాల నిర్మాణానికి భూమి అంతరించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

**కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..**

దశాబ్ద కాలంగా తన విజయాల్లో వెన్నెంటిగా నిలుస్తూ ఇటీవల మృతి చెందిన రుద్రారం గ్రామానికి చెందిన కురుమ నరసింహులు కుటుంబానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తోడుగా నిలిచారు. గురువారం రుద్రారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. నర్సింలు కుటుంబాన్ని పరామర్శించి.. లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటానని అభయహస్తం అందించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం కమిటీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, కమిటీ సభ్యులు,మాజీ ఎంపీటీసీలు మన్నె రాజు, హరి ప్రసాద్ రెడ్డి, రామిరెడ్డి, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వినతి పత్రం

కుత్బుల్లాపూర్ మే 22(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించవలసిందిగా వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి , కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ , జిల్లా ఆర్టిఏ మెంబర్ తుంకుంట మున్సిపల్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో 18వ శ్రీ హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

**భద్రకాళి సేవ సమితి చైర్మన్ వడ్ల కిట్టు,. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పఠాన్ చెరు పట్టణంలో ముదిరాజ్ బస్తి లో ఉన్న చెన్నకేశవస్వామి ఆలయంలో హనుమాన్ జన్మోత్సవ సందర్భంగా భద్రకాళి సేవ సమితి చైర్మన్ వడ్ల కిట్టు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, అనంతరం వడ్లకిట్టు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సదాశివరెడ్డి కుమారుడు పట్లోళ్ల శంకర్ రెడ్డి, ఎండిఆర్ యువసేన చైర్మన్ పృథ్వి ముద్విరాజ్, కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, బిజెపి మహిళ నాయకురాలు కోళ్ల సుజాత, పలువురు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు విచ్చేసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, సుమారు 1000 సంవత్సరాల క్రితం వెలసిన చెన్నకేశవస్వామి ఆలయం వారికి అండగా నిలబడి ఉన్న ఆంజనేయస్వామి ల వారు భక్తులకు కొంగుబంగారమై వెలిసినారు, భద్రకాళి సేవ సమితి ఆధ్వర్యంలో 18వ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, భగవంతుని ఆశీర్వాదం మా పైన ఉండాలి అందరి పైన ఉండాలి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని మా కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి సేవా సమితి సభ్యులు ఆనంద్ రెడ్డి, లక్క దొడ్డి రాములు, కమ్మరి పవన్ చారి,బాలరాజు ముదిరాజ్, రాచర్లచంద్రకుమార్, మార్కెట్ టింకు, మహేష్ చారి, సర్ల రమేష్, లక్ష్మణ్ గుప్తా, బసవేశ్వర్, వరుణ్ రెడ్డి, గింద్రి భూమయ్య, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: శ్రీ హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారిని దర్శించిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్. అనంతరం పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు అర్చకులు ఈ కార్యక్రమంలో MDR యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫల్మండిలో అక్రమ కట్టడాల కూల్చివేత....

సికింద్రాబాద్, 22మే(వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని సీతాఫల్ మండి లో బిట్టు బార్ పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రెండు అక్రమ నిర్మాణాలను సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. సర్కిల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాల శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. అలా కాదని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడ అయిన అక్రమ నిర్మాణాలు చేపడితే జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కూల్చివేతలలో న్యాక్ ఇంజినీర్ ప్రకాష్, చైన్ మెన్ ఆంజనేయులు, నాగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

**అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం...**

సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. వార్తాపత్రికలలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనాలపై అధికారులు స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎప్పుడో రెండు సంవత్సరాల క్రితం నిర్మించి ఆగిపోయిన అక్రమ నిర్మాణాలపై ఇప్పుడు చర్యలు తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ మెడ్ ప్లస్ ఎదురుగా లక్కీ మేన్స్ సెలూన్ పైన నిబంధనలకు విరుద్ధంగా పాత నిర్మాణం పైన రెండు అంతస్థుల నూతన నిర్మాణంకి సంబంధించి పలు దినపత్రికలో వార్తా కథనాలు ప్రచురితమైన వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అంతే కాకుండా లాలాపేట కమాన్ కి ఆనుకొని జి ప్లస్ 2 అనుమతి తీసుకొని స్టిల్ట్ ప్లేస్ లో షట్లర్ నిర్మాణం, ఆపై అదనంగా రెండు అంతస్థుల అక్రమ నిర్మాణం నిర్మిస్తున్న అధికారులు ఇప్పటి వరకు ఆ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి వార్తాపత్రికలలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ప్రజలు దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**కార్పొరేటర్ సామల హేమ...**

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని జి హెచ్ ఎం సి కమిషనర్ అర్.వి కర్ణన్ ఆదేశాల మేరకు దోమల నియాత్రణ కై జి హెచ్ ఎం సి ఫాగింగ్ సిబ్బంది డివిజన్ లలో ఒక్కరు ఇద్దరు మాత్రమే కాకుండా వినూత్నంగా ఐదు డివిజన్ లోని ఫాగింగ్ సిబ్బందిని కలిపి ఒక్కొక్క రోజు ఒక్కొక్క డివిజన్లో పని చేస్తే ఫాగింగ్ అన్ని ఏరియాలో పూర్తవుతుందన్న నిర్ణయం మేరకు గురువారం రోజు సీతాఫల్మండి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ని ఫాగింగ్ సిబ్బంది కలవగా కార్పొరేటర్ ఫాగింగ్ సిబ్బందికి తమ ఏరియా కు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సమలహేమ మాట్లాడుతూ ప్రజలు దోమల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా చెత్త కుప్పలు కుప్పలుగా పెడితే, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచకపోతే దోమల నిలయంగా మారుతుందని అన్నారు. రానున్నది వర్షాకాలం సందర్భంగా దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి సూపర్వైజర్ యూనస్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పాక్‌తో శాంతి చర్చలు, సొంత పౌరులను ఎంకౌంటర్ అనాగరికం

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్**

కుత్బుల్లాపూర్ మే 22(వాయిస్ టుడే) శాంతి చర్చలకు మేము సిద్ధం అని నాలుగు సార్లు ప్రభుత్వానికి చెప్పినప్పటికి, స్వంత భారత దేశ పౌర సమాజం మొత్తం శాంతి చర్చలు జరపాలని కోరుతుంటే వాటిని పెదచేవిన పెట్టి ఉగ్రవాదులను మన దేశంలోకి పంపించి భారతీయులను చంపినా వారితో శాంతి చర్చలు చెయ్యడం మోడీ కి పాక్ పై ప్రేమ భారతీయుల పై ద్వేషం కనిపిస్తుందని ఇప్పటికైనా బీజేపీ ఆర్ ఎస్ ఎస్ లో పనిచేస్తున్న వారు ఆలోచించాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టు ల్తో చర్చలు ప్రారంభించాలని,ఆపరేషన్ కాగార్ ను నిలిపివెయ్యాలని నేడు జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది. మోడీ, అమితాషా తన మిత్రులైనా ఆధాని,అంబానీలకు గుట్టలో ఉన్న ఖనిజాలను దారదత్తం చెయ్యడానికి మావోయిస్టు ల పేరుతో అక్కడి గిరిజనులను ఖాళీ చేయించడానికి,ఆపరేషన్ కాగార్ ను అమలు చేస్తున్నారని పర్యావరణం కాపాడబడాలంటే, ఆదివాసీలను రక్షించుకోవాలంటే కాగార్ ను నిలిపివేయ్యాల్సిందేనని అన్నారు.మావోయిస్టులను ఏరివేయ్యాకలరని కానీ వాటి సిద్ధాంతం అయ్యిన దోపిడీ లేని సమాజం అనే ఆశయం ను తుడిచివేయ్యాలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్,జర్నలిస్ట్ వెంకట్,సిపిఐ నాయకులు దుర్గయ్య,సహదేవరెడ్డి,ప్రజానాట్యమండలి బాబు, సామెల్, రవి, ముసలయ్య,బాబు,ఆశయ్య,సైదులు కృష్ణ,జంబూ, పాల్గొన్నారు.



## సీసీ రోడ్ పనులను వేగవంతం చేయాలని కోరిన బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 22(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి సాగర్ టైలర్స్ క్రాస్ రోడ్ నుండి వెంకటేశ్వర కాలనీ-ఎం.ఎన్ రెడ్డి నగర్ వరకు నూతనంగా శాంక్షన్ అయినా సీసీ రోడ్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించి కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ జిహెచ్ఎంసి అధికారులను మరియు కాంట్రాక్టర్ ను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి,జనరల్ సెక్రటరీ సతీష్ చక్రవర్తి,వెంకట్ రెడ్డి,నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, చిత్తారి, సందీప్ గౌడ్,మహేష్ గౌడ్, మహేష్, శ్రవణ్,ఈశ్వర్, శివ, వరుణ్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్ : నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పేదలకు వైద్యం అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆపత్కాలంలో ఆపన్న హస్తంల ఆదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులు

తెల్లాపూర్ మున్సిపాలిటీ-టి. శంకర్ ( 1,20,000/-)

ఇస్నాపూర్ చిట్కుల్ కి చెందిన యాదయ్య గారి మేనల్లుడు కొండాపురం మండలం టెర్పోల్ - టి. అనంతయ్య ( 60,000/-)

ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ - కె. పెంటమ్మ (32,500/-)

పటాన్ చెరు మండలం రుద్రారం - పి సమంత (32,500/-) మొత్తం

2,45,000/- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కులను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపాలిటీ



అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, రుద్రారం మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్ రెడ్డి, ముత్తంగి అశోక్, మధుసూదన్,పాండు యాదవ్, యాదయ్య,%ఎష్ట్ర% వెంకటేష్, ప్రభు, కిట్టు ,రాఘవేంద్ర, మహేష్, గోపాల్, శ్రీనివాస్,అనిల్, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం, చైతన్య నగర్ హనుమాన్ దేవాలయాలను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కమిటీల సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కంకర సీనయ్య, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం విద్యార్థి మృతి

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి అక్కడికక్కడే విద్యార్థి మృతి చెందిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూ బోయిగూడ కు చెందిన 19 సం. వయసుగల అభిషేక్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ వద్ద కళాశాలలో ఐటిఐ చదువుతున్నాడని, మధ్యాహ్నం ట్రైనింగ్ ముగిసిన తర్వాత తన స్నేహితుడితో కలిసి %ు+10జ% 2805 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న సమయంలో మనికేశ్వరి నగర్ కామన్ దాటిన తర్వాత తన ద్విచక్ర వాహనం ఫుట్ పాత్ పై ఉన్న చెట్టును ఢీకొని కిందపడి ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు పారామెడికల్ సిబ్బంది సంఘటనస్థలికి చేరుకున్నారు. పారామెడికల్ సిబ్బంది అభిషేక్ మరణించినట్టుగా ప్రకటించడంతో, పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని పరిశీలిస్తున్నారు.

## చిలకలగూడ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన శశాంక్ రెడ్డి



సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): చిలకలగూడ డివిజన్ ఏసిపి గా శశాంక్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన 1995 బ్యాచ్ కు చెందిన వారు గతంలో మారేడుపల్లి ఎస్ హెచ్ ఓ గా, పంజాగుట్ట డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పనిచేశారు. సిసిఎస్ సైబరాబాద్ లో విధులు నిర్వహిస్తూ బదిలీ పై చిలకలగూడ డివిజన్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించారు.

## కూకట్ పల్లి ఏసీపీగా భాద్యతలు చేపట్టిన రవికిరణ్ రెడ్డి




కూకట్‌పల్లి, మే 22(వాయిస్ టుడే): కూకట్ పల్లి ఏసీపీగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా రవికిరణ్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా ప్రశాంతినగర్ శక్తిపురం పారిశ్రామిక వాడ సంఘం సభ్యులు బండి.మధుసూదన్ రెడ్డి, శీరం జగ్గారావు, మహదేవయ్య, కొండారెడ్డి తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## దోమల నివారణకు లార్వా దశ నుండి నివారణ చర్యలు తీసుకోవాలి

### కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్ పల్లి, మే 22(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణకై కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం మూసాపేట్ డివిజన్ పరిధిలోని ఎంటమాలజీ సిబ్బంది ముందస్తు చర్యలలో భాగంగా సంబంధిత ఫాగింగ్ పరికరాల పనితీరును స్థానిక మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేందర్ మాట్లాడుతూ ఫాగింగ్ పైలెట్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం కార్యాలయం నుండి మూసాపేట్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు మరియు కాలనీలలో ఫాగింగ్ ను జోనల్ కార్యాలయం నుండి ప్రారంభించడం సంతోషమన్నారు. సిబ్బంది నిర్దేశించి రాబోవు వర్షాకాలం దోమల బెడద లేకుండా ముందు నుండే జాగ్రత్తలు తీసుకుని, దోమలను లార్వాదశలోనే అరికట్టాలని సూచించారు, ఎప్పటికప్పుడు తక్షణ చర్యలు ఉండాలని, సిబ్బంది కొరత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమదేనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజీ వెంకటేశ్వర్లు మరియు ఏఈ సోనీ మరియు బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిగౌడ్ మరియు ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై గాంధీనగర్ పీఎస్ లో కాంగ్రెస్ నేత ఫిర్యాదు..

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): బన్సీలాల్ పేట డివిజన్ లోని పలు ప్రభుత్వ భూములను కొందరు కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై రెవిన్యూ అధికారులకు ఫిర్యాదుచేస్తే, తనపై దాడికి ప్రయత్నించారని డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐత చిరంజీవి ఆరోపించారు. ఐడీహెచ్ కాలనీలోని ప్రభుత్వానికి చెందిన ఆలయ భూమిని కొందరు కబ్జాకు యత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే డివిజన్ లోని పలు చోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించాలని చిరంజీవి కోరారు తనపై దాడికి యత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై ఆయన గురువారం గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



# ఓయూ క్వార్టర్స్‌ను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే చూస్తే ఊరుకోం..

### వెనుక ఆంతర్యం ఏంటో చెప్పాలి

### ఏబీవీపీ హైదరాబాద్ సిటీ సెక్రటరీ పృథ్వి తేజ.

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఒకపక్క ఉస్మానియా యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం అవుతుంటే కాపాడాల్సిన అధికారులు మరోపక్క నిబంధనలకు విరుద్ధంగా యూనివర్సిటీ క్వార్టర్స్ ను లీజుకు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నారని, అలా గనుక చేస్తే గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతాయని ఏబీవీపీ హైదరాబాద్ సిటీ సెక్రటరీ పృథ్వి తేజ హెచ్చరించారు. క్వార్టర్స్ లో ఉండే ప్రొఫెసర్స్ లకు హెచ్ఆర్ఏ 25 నుండి 30 వేలు కట్ చేసి , బయటి వ్యక్తులకు మాత్రం కేవలం వేయి రూపాయలకే లీజుకు ఇవ్వడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో యూనివర్సిటీ అధికారులు చెప్పాలన్నారు. జస్టిస్ చిన్నప్ప రెడ్డి కమిషన్ ను తుంగలో తొక్కుతూ ప్రైవేట్ వ్యక్తులకు యూనివర్సిటీ అధికారులు కట్టబెట్టాలని చూస్తున్నారని,

ఆర్టీసీ హాస్పిటల్ కి ఎదురుగా ఉన్న ఓయూ ప్రొఫెర్సర్ క్వార్టర్స్ ను ఆది ధ్వని అనే స్వచ్ఛంద సంస్థ పేరుతో వేరే యూనివర్సిటీకి సంబంధించిన రిటైర్డ్ ప్రొఫెసర్ కీ 30 సంవత్సరాలు లీజు కీ



ఇవ్వాలని ఓయూ అధికారులు చూస్తున్నారని అలా చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. గతంలో యూనివర్సిటీ కీ సంబంధం లేని వ్యక్తి మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అల్లుడు క్రిస్టోఫర్ కీ ఓయూ క్వార్టర్స్ కేటాయిస్తే తరిమి కొట్టిన వైనాన్ని మరిచిపోవద్దు అన్నారు. యూనివర్సిటీ కీ సంబంధం లేని వ్యక్తులకు ఓయూ కీ సంబంధించిన భూములు కానీ క్వార్టర్స్ కానీ లీజుకు ఇస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీకి సంబంధం లేని వ్యక్తులు యూనివర్సిటీలో తిష్ట వేయాలని చూస్తే ఊరుకోబోమనీ హెచ్చరించారు.

## మతపరమైన బహిరంగ చర్చలు నిషేధించాలి

సికింద్రాబాద్ మే 22 వాయిస్ టుడే ప్రతినిధి: డబ్బు సంపాదన ధ్యేయంగా కొన్ని ఛానెల్స్ దారి తప్పుతూ మతపరమైన వర్గాల మధ్య ద్వేషం కలిగే లా చర్చలు జరుపుతూ మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడు తున్నాయని, టీవీ, యూట్యూబ్, సోషల్ మీడియాలలో మతపరమైన బహిరంగ చర్చలను నిషేధించాలని నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్స్ కోరింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర డిజిపి, తెలంగాణ ప్రభుత్వానికి వారి వారి కార్యాలయాల్లో లేఖలు అందజేసింది. ఈ సందర్భంగా నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్స్ ప్రతినిధులు డేనియల్ ఆడమ్స్, జెరూసలెం మత్తయ్య, స్వామి దాస్, గిడియన్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మీడియా ద్వారా మతపరమైన బహిరంగ చర్చలను ప్రదర్శించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత దిగజారుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చర్చలో పాల్గొన్న అతిధులు నైతిక విలువలను విస్మరించి వాటిని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఆన్లైన్ బెట్టింగ్ లను ఎలా నిషేధించిందో... అదేవిధంగా మీడియాలో మతపరమైన చర్చలను వెంటనే నిషేధించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న జనసేన నాయకులు

### జననేత పార్టీ ఇంచార్జీ ముమారెడి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, మే 22(వాయిస్ టుడే): హనుమాన్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ 116 డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ సి బ్లాక్ వద్ద గల శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని ఆలయం కమిటీ సభ్యులు మరియు జనసేన నాయకులు ప్రసాద్ నాయుడు ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని తీథ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, పులగం సుబ్బు, రాము, జై సింహా, నాని, సంతోష్ కుమార్, శంకర్, శ్రీకాంత్ , మైనమ్మ, వందన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దళిత వైతాళికులు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

మే 22 వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: దళిత వైతాళికులు,సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సంఘ సంస్కర్త, దళితు వైతాళికుడు అని కొనియాడారు.స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు.స్వాతంత్ర్య రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు,అసమానతలు,మూడ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని కొనియాడారు. జోగిని, దేవదాసి వ్యవస్థలపై పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, ఆర్.ఐ యాదగిరి,ఆర్.ఎస్.ఐ జునైద్,కార్యాలయా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



సికింద్రాబాద్ మే 22 వాయిస్ టుడే ప్రతినిది : హనుమాన్ జయంతి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని పలు ఆలయాల్లో ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్ హనుమాన్ దేవాలయం, కవాడిగూడ డివిజన్లో బండ మైసమ్మ నగర్ హనుమాన్ దేవాలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనతో పాటుగా బిఆర్ఎస్ యువ నాయకులు ముఠా జై సింహ, వివేక్ నగర్ హనుమాన్ టెంపుల్ ఈవో దేవ నాదం, ఆలయ చైర్మన్ జానకి సుధాకర్, గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, కవాడిగూడ డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, రాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ముదిరాజ్, కార్యదర్శి శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆకుల శ్రీనివాస్, పూన్న సత్యనారాయణ, మీడియా ఇంచార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, సంతోష్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ గుప్తా,శ్రీహరి, మోజెస్, రాజేష్, రాజశేఖర్ గౌడ్, దుర్గా స్వామి, రవి యాదవ్, ముచ్చ కుర్తి పద్మ, శ్రీధర్ రెడ్డి, రాములు, శ్రీకాంత్, లవ్ కుమార్, ప్రతాప్ గౌడ్, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చలకు సిద్ధమన్న మావోయిస్టులను చంపడమెన్టి... హింసనే నమ్ముతున్న బిజెపి ప్రభుత్వం...

### సమాజ్ వాద్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి



సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రకటించినా బిజెపి ప్రభుత్వం హింసనే నమ్ముకుంటూ ముందుకు వెళ్తుందని, చర్చలకు సిద్ధమన్న మావోయిస్టులను చంపడమేంటని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి ప్రశ్నించారు. గురువారం చిక్కడపల్లిలో జరిగిన సమావేశంలో సమాజవాది పార్టీ అధ్యక్షులు సింహాద్రి మాట్లాడుతూ హింస ద్వారానే దేశంలో శాంతి నెలకొల్పుతామన్న కేంద్ర ప్రభుత్వ ధోరణి దురదృష్టకరమని, హింస అణచివేతలు దేశ అభివృద్ధికి తోడ్పడ వని ప్రజల్లో భయం నింపడం రాజ్యాంగ చైతన్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా జరుగుతున్న పోరాటాన్ని చైతన్యం వైపు తీసుకువచ్చే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం లేదని విమర్శించారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం హింస ద్వారానే అభివృద్ధి అని నినాదం తీసుకురావడం బాధాకరమన్నారు. ఎటు చూసినా తీవ్ర అలజడితో పాలన సాగుతుందని ఇది రాజ్యాంగాన్ని అతిక్రమించడమే, కాకుండా ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం బిజెపి ప్రభుత్వం నాయకత్వానికి గౌరవం లేదని తెలిపారు. ఏకైక ఏజెండా తో కార్పొరేట్ శక్తులను సంతోష పెట్టవచ్చు కానీ ప్రజలను ఉద్యమకారులను చాలా కాలం మభ్య పెట్టలేరనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ప్రజాస్వామ్య స్పృహ ను బలోపేతం చేయడానికి ప్రభుత్వాలను ఉద్యమకారులు ప్రశ్నిస్తూనే ఉండాలని కోరారు. బిజెపి ప్రభుత్వం పై ఉద్యమ ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాడాలని తమ మద్దతు ఉంటుందని పిలుపునిచ్చారు.



## ఎన్కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే...

### ఆదివాసులు జీవించే హక్కును కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం...

### పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్....

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆపరేషన్ కంగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఎన్ కౌంటర్లు అన్ని ప్రభుత్వ హత్య లేనని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ ఆరోపించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్కౌంటర్కు వ్యతిరేకంగా గురువారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ పౌర హక్కుల సంఘం, ఆదివాసి హక్కుల పోరాట వేదిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆపరేషన్ ను ఆపివేయాలని డిమాండ్ చేశారు. అడవుల్లో కాల్పులు జరుపుతూ ఆదివాసీలు జీవించే హక్కును కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. నారాయణపూర్ లో నంబాల కేశవరావు తో పాటు మరో 27 మంది మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ చేశారని ఆరోపించారు. ఆదివాసీల హక్కులను కాపాడకుండా అడవిలో ఉన్న సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పథకాన్ని తీసుకొచ్చి అడవులకు రక్షణగా ఉన్న మావోయిస్టులను దారుణంగా ఎన్కౌంటర్ చేసి హత్య చేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టులు శాంతియుతంగా చర్చలు జరుపుదామని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం మావోయిస్టులతో చర్చలు లేవు కేవలం చేతలే అంటూ అందరినీ చంపుకుంటూ పోతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పలువురు రాష్ట్ర నాయకులు...

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని తార్నాక లోని గణపతి దేవాలయంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. బండ శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగవంతుడు ఆంజనేయుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానికులతో కలిసి భోజనం చేశారు. ఈ జయంతి వేడుకలో రాష్ట్ర బిజెపి నాయకుడు మర్రి శశిదర్ రెడ్డి మాజీ మంత్రి, ఎన్ రామచంద్రరావు మాజీ ఎమ్మెల్సీ , బండ చంద్ర రెడ్డి, గౌతమ్ రావు, భరత్ గౌడ్, యాది రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వెంకటరమణి, వీరన్న తదితర నాయకులు పాల్గొన్నారు.



# సీతాఫల్మండి లో అక్రమ కట్టడాల కూల్చివేత...





సికింద్రాబాద్, 22మే(వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని సీతాఫల్ మండి లో బిట్టు బార్ పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న రెండు అక్రమ నిర్మాణాలను సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. సర్కిల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాల శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. అలా కాదని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడ అయిన అక్రమ నిర్మాణాలు చేపడితే జీహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కూల్చివేతలలో న్యాక్ ఇంజినీర్ ప్రకాష్, చైన్ మెన్ ఆంజనేయులు, నాగయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం...

సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. వార్తాపత్రికలలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనాలపై అధికారులు స్పందించకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎప్పుడో రెండు సంవత్సరాల క్రితం నిర్మించి ఆగిపోయిన అక్రమ నిర్మాణాలపై ఇప్పుడు చర్యలు తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ మెడ్ ప్లస్ ఎదురుగా లక్కీ మేన్స్ సెలూన్ పైన నిబంధనలకు విరుద్ధంగా పాత నిర్మాణం పైన రెండు అంతస్థుల నూతన నిర్మాణంకి సంబంధించి పలు దినపత్రికలో వార్తా కథనాలు ప్రచురితమైన వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అంతే కాకుండా లాలాపేట కమాన్ కి ఆనుకొని జి ప్లస్ 2 అనుమతి తీసుకొని స్టిల్ట్ ప్లేస్ లో షట్లర్ నిర్మాణం, ఆపై అదనంగా రెండు అంతస్థుల అక్రమ నిర్మాణం నిర్మిస్తున్న అధికారులు ఇప్పటి వరకు ఆ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి వార్తాపత్రికలలో వచ్చిన అక్రమ నిర్మాణాల కథనాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతులకు అందుబాటులో ఉంచాలి: కొల్లు

కోదాడ ,మే 22(వాయిస్ టుడే ప్రతినిధి): ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ప్రతియేటా నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనత, నిర్లిప్తత వల్ల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమాయకులైన రైతులకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలను రైతులకు అమ్మక ముందే ఆయా కంపెనీల విత్తనాల నమూనాలను షాపుల నుండి సేకరించి ల్యాబ్ లకు పంపించి పరీక్షలు చేయించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఈనాటి వరకు ఆప్రక్రియను ప్రారంభించిన దాఖలాలు లేవని ఆరోపించారు. అడపాదడపా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వటం తప్పితే, ఇంతవరకు నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు ఒక్కటంటే ఒక్క సంఘటన లేదని హేళన చేసారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ఒక సంస్థను అంతమొందిస్తే 100 సంస్థలు పుట్టుకొస్తాయి

**ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలి...**
**శాంతి చర్చలు జరపాలి...**

**సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య....**

**సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి**




సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వాలు ప్రజా సమస్యలు తీర్చకుండా, సమస్యలపై పోరాడే మావోయిస్టుల సంస్థను అంతమొందిస్తా మనడం హేయమైన చర్య అని, ప్రభుత్వాలకు సిగ్గుచేటని, సమస్యలు తీరకుండా ఒక సంస్థను అంతమొందిస్తే, 100 సంస్థలు పుట్టుకొస్తాయని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య చెప్పారు. గురువారం కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలనీ, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద 10 కమ్యూనిస్టు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య, వేములపల్లి వెంకటరామయ్య, కే గోవర్ధన్, స్తంభాల కేశవరావు, పశ్య పద్మ లు పాల్గొని మాట్లాడారు. ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని హత్యలు చేసి ఏదో శత్రుదేశం వారిపై విజయం సాధించినట్లుగా మోదీ, అమిషా లు పేర్కొనడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగం, చట్టాలను ఉల్లంఘించి జంతువులను వేటాడినట్లుగా ఆదివాసీలను, మావోయిస్టులను హత్య చేయడం అత్యంత దారుణం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ మావోయిస్టుల ఏరివేత పేరుతో డెడ్లైన్ ప్రకటించి దాడులు చేస్తా ఉన్నదనీ, ఈ దాడుల్లో అనేకమంది ఆదివాసులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అంతేకాదు ఆదివాసీల మీద దాడి చేస్తూ మావోయిస్టు సంస్థను అంత మొందిస్తామంటున్నారని, సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నప్పుడు ఒక సంస్థ పోతే 100 సంస్థలు పుట్టుకొస్తాయన్నారు. ఒకడు పోతే 1,000 మంది వస్తారని ఇది చరిత్ర అని, చరిత్రకు పరిమితం లేదని అన్నారు. ఉగ్రవాద చర్యలను అరికట్టేందుకు పాకిస్తాన్తో చర్చలు జరిపేందుకు సిద్ధమైన కేంద్రం రాజకీయ పరమైన అంశంగా భావించి మావోయిస్టులతో ఎందుకు చర్చలకు రావడం లేదని ప్రశ్నించారు. ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు ఎంతమందిని ఎన్కౌంటర్ చేశారో వారి వివరాలు తెలపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడిదారులు సంస్థల కొరకు అటవీ సంపదని కొల్లగొట్టడానికి మార్గం సుగమం చేస్తుందని, కాశ్మీర్ ను కేంద్ర ప్రభుత్వం చేతిలోకి తీసుకొని అక్కడ భూములను కూడా అంబానీ, ఆదానీ లకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. అసలు సమస్య అటవీ సంపద, భూగర్భ సంపద అని భూమిని బడా బాబులకు కట్టబెట్టడం గూర్చి ఇప్పుడు మోడీ ప్రభుత్వం పెట్టుకున్నటువంటి లక్ష్యం అని, అందులో భాగంగానే మావోయిస్టు ఎరివేత అని, అందుకనే మావోయిస్టులపై, ఆదివాసీలపై దాడులకు ఉపక్రమించిందని అన్నారు. నిజంగా ప్రజా సమస్యలు సాంస్కృతిక సామాజిక సమస్యలతో ముడిపడి ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆపరేషన్ కగార్ను ఆపి మావోయిస్టుల తో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా అన్ని వామపక్ష పార్టీలతో కలిసి ఏకమై పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్, న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఎం సిపిఐ యు, సిపిఐ ఎం లిబరేషన్, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్.ఎస్.పి తదితర సంఘాల తో పాటు ప్రజాసంఘాలు అమరుల బంధుమిత్రుల సంఘం తదితరులు పాల్గొన్నారు.

## నాలాలో డెడ్ బాడీ....

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): నాలాలో డెడ్ బాడీ లభ్యమైన ఘటన గురువారం నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాలాలో ఎక్కడి నుండో కొట్టుకొచ్చి విద్యానగర్ నాలాలో గురువారం ఉదయం మగ మృతదేహం బయటపడిందనీ, వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారనీ, ఘటన స్థలానికి చేరుకున్న నల్లకుంట పోలీసులు నాలా నుండి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించారు. మృతునికి 55 నుండి 60 సం. వరకు ఉంటుందని, కేసు నమోదు చేసుకొని పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## భాషా సాహిత్యలన్నింటికీ ప్రస్తుతమున్న విధానం కొనసాగించాలి

సికింద్రాబాద్, మే 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఆన్లైన్లో నిర్వహించిన సమావేశంలో భాషా సాహిత్యాల అన్నింటికీ కేవలం రెండు సంవత్సరాల వ్యవధితో కూడుకున్న 12 క్రెడిట్ మాత్రమే కేటాయించడం జరిగిందనీ. ప్రస్తుతం హిందీకి 20 క్రెడిట్ తో మూడు సంవత్సరాలతో కూడిన డిగ్రీ ఉందనీ, ఈ మార్పు ఏ విశ్వవిద్యాలయాలను సంప్రదించకుండా వారంతట వారు తీసుకున్న నిర్ణయంపై ఉస్మానియ విశ్వ విద్యాలయంలో హింది డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అత్యవసర డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ సయ్యద్ తలత్ సుల్తానా, విభాగ అధ్యక్షురాలు ప్రొఫెసర్ డబ్ల్యూ మాయాదేవి, బోర్డ్ ఆఫ్ స్టడీ చైర్పర్సన్ ప్రొఫెసర్ కే సంగీత వ్యాస్ లు తదితరులు పాల్గొని చర్చించారు. ఈ సమావేశంలో వారు చర్చించి ప్రస్తుతం ఉన్న విదానాన్ని కొనసాగించాలని విశ్వవిద్యాలయాలకి ఉన్నత విద్యా మండలి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ చేయవలసిన అవసరం ఉందని, వివిధ కళాశాలల నుంచి సమావేశమైన ప్రొఫెసర్లు అధ్యాపకులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి 20 క్రెడిట్ తో కూడుకున్న మూడు సంవత్సరాల అధ్యయనాన్ని కొనసాగించాలని ఈ మిటింగ్ లో ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విద్యాధర్ ప్రొఫెసర్ అప్సరునిసా బేగం ప్రొఫెసర్ సంగీత డాక్టర్ మధుకర్ డాక్టర్ సీతారాం రాథోడ్, డాక్టర్ రాజేంద్ర కుమార్ హర్ధ రాజేష్ డాక్టర్ లీలావతి, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ దత్తాత్రేయ డాక్టర్ సమర్ కుమార్ గోష్ పాల్గొన్నారు.

## అర్హత లేని డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది మారపాక వెంకన్న



సూర్యాపేట, మే 22(వాయిస్ టుడే ప్రతినిధి): పేషెంట్లను ఆర్థికంగా దోపిడీ చేస్తూ అనారోగ్యం పాలు చేసే విధంగా వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రాణాలు హరిస్తున్న అర్హత లేని డాక్టర్లపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఏఐ ఎల్ యు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది మారపాక వెంకన్న గురువారం ఒక ప్రకటనలో కోరారు. వైద్యం అనేది భారత రాజ్యాంగం కల్పించిన ఒక ప్రాథమిక హక్కు అని, వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినప్పుడు చట్టం జోక్యం చేసుకోవాల్సిందే అని స్పష్టం చేశారు. ముఖ్యంగా వైద్యం అనేది తిరిగి తీసుకురాలేని ప్రాణానికి సంబంధించిన విషయమని, అలాంటి విలువైన ప్రాణాలు అర్హత లేని డాక్టర్ల చేతిలో గాలిలో కలుస్తుంటే సంబంధిత శాఖ అధికారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వం అధికారులు అర్హత లేని డాక్టర్లపై కేసులు నమోదు చేసి రిమాండ్ చేయాలని, అలా చేయకుండా విధులలో నిర్లక్ష్యం వహిస్తూ అర్హత లేని డాక్టర్లు, ప్రైవేటు ఆసుపత్రులతో లాలూచి పడుతున్నారన్న ఆరోపణలున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై కూడా సస్పెన్షన్ వేటు వేసి కేసులు నమోదు చేసి విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సక్రమంగా తమ విధులు చట్ట ప్రకారం నిర్వహిస్తే అర్హత లేని డాక్టర్ల ఆట కట్టించడం పెద్ద విషయం కాదు అన్నారు. విధులను సక్రమంగా నిర్వహించకుండా అలసత్వం ప్రదర్శించే వారిపై కూడా మాండమస్ రిట్ ఉంటుందని ఆయన గుర్తు చేశారు. రష్యా, చైనా దేశాలలో వైద్య విద్యను అభ్యసించి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అర్హత, రిజిస్ట్రేషన్ లేకుండా ఎలా ప్రైవేట్ ఆస్పత్రులను ఏర్పాటు చేసి నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. అన్ క్వాలిఫైడ్ డాక్టర్ల విషయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరింత జాగ్రత్తగా వ్యవహరించి ఉండాల్సి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇన్ని సంవత్సరాలుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో అర్హత లేని డాక్టర్లు, రేడియాలజిస్టులు ప్రజలనుండి అర్హత లేకుండా చికిత్స చేసి దోపిడీ చేసిన సొమ్మును, ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హత లేని డాక్టర్ల విషయంలో తక్షణ చర్య కోసం ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో అన్నీ కూడా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తప్పకుండా పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు కూడా అత్యవసర చికిత్స కోసం రాత్రిపూట ఒక డ్యూటీ డాక్టర్ ఉండేలా ఉన్న నిబంధనల ప్రకారం తప్పకుండా రాత్రి వేళల్లో కూడా ప్రైవేట్ ఆస్పత్రులను తెరిచి ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్హత లేని డాక్టర్లను గుర్తించి సంబంధిత మిగతా ఆసుపత్రులను కూడా సీజ్ చేయడంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని సీనియర్ న్యాయవాది మారపాక వెంకన్న విజ్ఞప్తి చేశారు.

## 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 22: భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426 అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 23 మే 2025

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల.. మే 22(వాయిస్ టుడే)నవాబ్ పేట్ మండలం లోని ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకస్థాపన చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యుడు కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది అన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ డిఎస్పీ రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే22: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు, గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. భాగ్యరెడ్డి అసలు పేరు మ్యాదరి భాగయ్య అని,ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందని అన్నారు.సమాజంలో అందరూ సమానమే అని,సమసమాజ నిర్మాణం కోసం పోరాటం చేసారని అన్నారు.అణగారిన,దళితుల అభివృద్ధికి విద్యాసంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్య తో వెలుగులు నింపారని కొనియాడారు.జగన్ మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటుపడ్డారని అన్నారు.దేవదాసి,జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి సల్పారని అన్నారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్.ఐ లాల్ బాబు, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎం.టి.ఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పి



సూర్యాపేట, మే 22(వాయిస్ టుడే ప్రతినిధి) : ఉమెన్ సేఫ్టీ వింగ్ సైబరాబాద్ నుండి బదిలీపై వచ్చిన ప్రసన్నకుమార్ డిఎస్పి గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ కి మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రజా సేవలో అందరూ ముందుండాలి: కెల్లా రాంప్రసాద్

ప్రజా సేవలో అందరూ ముందుకు రావాలని, సీనియర్ జర్నలిస్ట్ కెళ్ళా రాం ప్రసాద్ అన్నారు. గన్నవరం మండలం వెంకటనరసింహపురం కాలనీ లో గ్రామస్తులు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాకి ఒక 5 వేలు రూపాయలు విలువ గలిగిన నిత్య అవసర సరుకులు వితరణ అందజేశారు..

## డీజీపీ చేతుల మీదుగా ప్రశంశా పత్రాన్ని అందుకున్న డిఎస్పీ రెహమాన్

**పొక్సో కేసులలో దర్యాప్తును పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసిన డిఎస్పి రెహమాన్ని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 22: పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు సిబ్బందికి నిన్న హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఇందులో భాగంగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పొక్సో కేసులలో త్వరతగతిన దర్యాప్తు పూర్తి చేసి కేసుల పరిష్కారానికి కృషి చేసినందులకుగాను డీజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం తమ కార్యాలయంలో డిఎస్పీ రెహమాన్ ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.



## అరూరి నివాసానికి ఈటెల, డి.కె అల్పాహారం చేసిన ఎంపీలు

కాజీపేట, వాయిస్ టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ను గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించనున్న సందర్భంగా వరంగల్ నగరానికి విచ్చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ తదితరులు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ తన స్వగృహంలో ఏర్పాటుచేసిన అల్పాహార విందును స్వీకరించారు. అనంతరం జిల్లాలో పార్టీ స్థితిగతులను ఎంపీ లు అరూరి రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ ఎంపీ లు ఈటెల రాజేందర్, డి.కె అరుణ లను శాలువా లతో సత్కరించి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులను పరిచయం చేశారు.

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది..

**కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ.**

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా వరంగల్ తో సహా 103 రైల్వేస్టేషన్ల ప్రారంభం.**



వరంగల్ ( వాయిస్ టుడే) మే 22 : భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. దేశవ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం రాజస్థాన్ లోని బికనీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

వీరితోపాటు రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ,ఎంపీ లు డీకే అరుణ,ఈటల రాజేందర్, కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే లు కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రైల్వే అధికారులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమృత్ భారత్ అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి వర్మ శ్రీనివాస్ రాజు మాట్లాతూ పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన తో అమృత్ భారత్ పథకంలో వరంగల్ స్టేషన్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు.

భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడే విధంగా పెద్ద ఎత్తున అమృత్ భారత్ స్కీం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకురావడానికి భారత్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

2014 కంటే ముందు రైల్వేల నిర్మాణం చూసినట్లయితే ప్రస్తుతం 5300 కోట్లు కేటాయించి రైల్వేలను ఆధునీకరించామని అందుకు ప్రతి ఒక్కరూ అభినందించదగిన విషయమని అన్నారు. భారతదేశంలోని 1300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు ఉన్నాయని ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్లో ప్రారంభించుటకు శ్రీకారం చుట్టిందని మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ లో భాగంగా పాతిక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని, వరంగల్లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని,అత్యధిక హంగులతో రానున్న 30 సంవత్సరాల లో రైల్వేలను ఆధునికరించే విధానంలో వృద్ధులకు వికలాంగులకు టాయిలెట్స్ వెయిటింగ్ రూమ్స్ ఎస్కులేటర్స్ తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఏర్పాటు చేయుటకు అమృత్ భారత్ స్కీమ్లో ఉన్న నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లను ఆధునికీకరించడం జరిగిందన్నారు. అందులో వరంగల్ రైల్వే స్టేషన్ ఉందన్నారు. రాష్ట్రం లోని మూడు రైల్వే స్టేషన్ లను ప్రారంభిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అయితే అభివృద్ధి చెందిందో ఆ విధంగానే వరంగల్ నగరం కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైన నగరమని అన్నారు. ప్రధానంగా ఉత్తర భారత దేశానికి, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ పాయింట్ అని, డివిజన్ గా ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు.

హైదరాబాద్ మెట్రో రైల్ మొదటి దశలో కొంత భాగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రెండవ దశలో 76 కిలోమీటర్ల విస్తరణను 24500 కోట్లతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు త్వరగా ఆమోదించాలని చేయాలని కోరారు.మహానగారానికి రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసుకుంటున్నామని దానికి సమాంతరంగా రైల్వే లైన్ ను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు.వికారాబాద్- కృష్ణా రైల్వే లైన్, కల్వకుర్తి మాచర్ల , డోర్నకల్ గద్వాల్ కొత్త రైల్వే రైల్వే లైన్లతోపాటు హైదరాబాద్ మహానగరానికి మెట్రో రైలు, ఆర్ ఆర్ ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుకొంటు. దీనికి తోడుగా ఇంకను నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 37 రైల్వే స్టేషన్లను త్వరలో పూర్తి చేసి త్వరలో అందుబాటులో తీసుకొస్తున్నందుకు ప్రధానమంత్రి మోడీ కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

శాసనమండలి ఉపాసభాపతి బండ ప్రకాష్ మాట్లాడుతూ భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్ల రూపాయల వ్యయంతో తక్కువ కాలంలో కాకతీయ కళావైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు మాత్రమే పునరుద్ధరణ చేయడం జరిగిందని, మిగిలినవన్నీ స్టేషన్లలో అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న గుడ్ షెడ్ను విస్తరించాలని దీనితో పాటుగా కాజిపేట్ రైల్వే స్టేషన్ లో కూడా వుడ్ షీట్ ఏర్పాటు చేయాలని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని కోరారు.

పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో సమపాళ్లలో అభివృద్ధి జరుగుతుందన్నారు 425 కోట్ల రూపాయల వ్యయంతో చర్లపల్లి టెర్మినాల్ అత్యాధునికంగా నిర్మించడం జరిగిందన్నారు. పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాకతీయుల కళలు ప్రతిబింబించేలా వరంగల్ రైల్వే స్టేషన్ నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు . అమృత్ భారత్ పథకం కింద ఖాజిపేట రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, త్వరలో ప్రారంభించు కుంటామన్నారు. కాజిపేట్ రైల్వే డివిజన్, ఆర్ ఓ బి ఏర్పాటు చేయాలని, రైల్వే శాఖ ద్వారా కాజీపేట బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూ అమృత్ భారత్ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా పునరుద్ధరణ చేసిన 103 రైల్వే స్టేషన్లలోమౌలిక సదుపాయాలు ప్రణాళికవు సకల సౌకర్యాలు కల్పించి ప్రధానమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకొని దేశానికి అంకితం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద 40 రైల్వేస్టేషన్లో పునరుద్ధరణ చేసి అందులో పూర్తయిన మూడు స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు.

శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో విమానాశ్రయం తరహాలో ప్రయాణికులకు అత్యాధునిక వసతులు కల్పించారని, కాకతీయ కళలు, గ్రామీణ ప్రాంతాలకు అద్దం పట్టేలా నిర్మించారన్నారు.

ఈ కార్యక్రమం పెద్ద సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులు రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు

## సింగరేణి సేవా సమితి స్టాల్ ను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

**సేవా సమితి ఉత్పత్తులపై ప్రశంసలు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే22 : ప్రపంచ అందాల పోటీల నేపథ్యంలో గురువారం హైదరాబాద్ లోని శిల్పారామాన్ని సందర్శించిన అనంతరం ప్రపంచ సుందరీమణులు పక్కనే ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారును సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి స్వయం ఉత్పత్తిదారుల వస్తు విక్రయశాలను కూడా వారు సందర్శించారు. వివిధ ఏరియాల నుండి సింగరేణి సేవా సమితిలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసి విక్రయశాలలో ఉంచిన బ్యాగులు, చేతి పర్సులు, మగ్గం వర్క్ చేసిన దుస్తులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రయశాలలో ఉన్న స్వయం ఉత్పత్తి యూనిట్ల మహిళలతో ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వివిధ ఉత్పత్తుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు.

మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు చక్కగా ఉన్నాయి అంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచ స్థాయి సుందరీమణుల నుంచి ప్రశంసలు అందుకోవడం మాకు గర్వకారణమని సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించిన సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పించిన సీఎండీ ఎన్.బలరామ్ కు స్టాల్ లో ఉన్న సేవా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మారుమూల ప్రాంతంలో ఉన్న తమకు హైదరాబాద్లో స్టాల్ తో పాటు వసతి , రవాణా సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రపంచ సుందరీ మణుల ను ఇక్కడకు తీసుకొచ్చి తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించిన సెర్ఫ్ సీఈవో దివ్యా దేవరాజన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ పల్లం పద్మ రవి



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 22 : వరంగల్ తూర్పు 32వ డివిజన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ సమీపంలో గల హనుమాన్ దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా హనుమాన్ జంక్షన్ ఆటో స్టాండ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. హనుమాన్ జయంతి నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులందరికి అన్నదానం చేశారు, జై శ్రీరామ్ రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కార్పొరేటర్ ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు హనుమాన్ ఆటో జంక్షన్ కమిటీ సభ్యులు పసునూరి శ్రీనివాస్, ఆమంచ సతీష్, దేవులపల్లి కాశి, దాసరి రంజిత్, మధుకర్, నరసింహారావు, రమేష్, జి సతీష్, ఆనందాస్ హరినాథ్, నీలం సతీష్ , వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రి



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 22 : వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథిగా వరంగల్ నగరానికి విచ్చేసిన కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆహ్వాన మేరకు అయన స్వగృహం (శివనగర్) లో విందు భోజనం చేయడం జరిగింది. అనంతరం గంట రవి కుమార్ వారికి శాలువతో సత్కరించి ఓరుగల్లు ఇలవేల్పు భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

# ప్రణాళికాబద్ధంగా ఆలయ విస్తరణ పనులు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**శృంగేరి పీఠం అనుమతితో ఆలయ అభివృద్ధి పనులు**

**30 రోజులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి**

**పేదల ఆత్మ గౌరవం పెంపొందించేలా సోంతింటి కల సాకారం**

**వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు జిల్లా కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్ల, మే 22: వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రణాళికా బద్దంగా విస్తరణ పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద 484 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇండ్లు లేని నిరు పేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రాలేదని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 చోప్పున ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మనం ప్రాంతంలో వేయి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. గతంలో పాలకులు వేములవాడ ఆలయానికి 100 కోట్లు విడుదల చేస్తామని మోసం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ఆలయ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

వర్షాకాలం ముగిసిన తర్వాత 3వ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు.గుడి చెరువు లో మురుగు నీరు కల్వకుండా 9 కోట్ల ఖర్చు చేసి నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. మూల వాగు శుభ్రం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని, ఆలయం మూసివేస్తామని అపోహలు సృష్టిస్తున్నారని, భక్తులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నిత్యం స్వామివారికి నిత్యకృత్యం కైకంకర్యాలు జరుగుతాయని అన్నారు.

గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. 400 గజాల నుంచి 600 గజాల లోపు ఏంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా 5 లక్షల సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ దశలో 1లక్ష రూపాయల, గోడల దశలో 1లక్ష వేలు, స్లాబ్ దశలో 2లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.

ఇంటి జాగా లేని నిరు పేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయంలో మాత్రమేనని, గత 10 సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతి లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసం క్రింద 4 వేల మంది యువతకు త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు సబ్సిడీ విడుదల చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి స్థాయి సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరపున ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, భూమి లేని నిరు పేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తి చేసి అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో భూమి లేని నిరు పేదలకు ఇంటి పట్టాల పంపిణీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో నేడు పంపిణీ చేసిన 484 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు 30 రోజుల లోగా ప్రారంభించాలని అన్నారు. ఇంటి నిర్మాణంలో పేదలకు పూర్తి సహకారం అందిస్తామని, పెట్టుబడి లేని పేదలకు లక్ష రూపాయలు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ రాకేష్ సెస్ డైరెక్టర్ ఉమా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో మేక మృతి

### షాక్ తగలడంతో అస్వస్థకు గురైన మరో 3 మేకలు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ లో విద్యుత్ షాక్‌తో ఒక మేక మృతి చెందగా, మరో మూడు మేకలు తీవ్ర అస్వస్థకు గురయ్యాయి. మేకలను కాపాడబోయిన గంట పరశురాములకు కూడా షాక్ కొట్టడంతో అక్కడినుండి దూరంగా వెళ్ళాడు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గంట పరశురాములు మేకల మందలో పాండవుల నాగేష్ కు చెందిన మేక కూడా మేతకు వెళ్ళింది. సాయంకాలం కావడంతో ఇంటికి వస్తున్న క్రమంలో భారీ వర్షం కురుస్తుండడంతో ఎర్రకుంట్ల ట్రాన్స్ఫార్మర్ వద్ద నుండి వస్తున్న మేకల మంద విద్యుత్ షాక్ కు గురైంది. వెంటనే తీరుకున్న గంట పరుశరాములు కర్ర సహాయంతో మేకలను జరపడంతో మిగతా మేకలు బ్రతికి బయటపడ్డాయి. నాలుగు మేకలు అస్వస్థకు గురైనట్టు పాండవుల నాగేష్ తెలిపారు. 20వేల విలువైన మేక చనిపోవడం జరిగిందని తనకు నష్టపరిహారం ఇప్పించాలని వేడుకున్నాడు. విద్యుత్ ఎర్త్ వైరుకు విద్యుత్ సరఫరా జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఘటన స్థలానికి చేరుకున్న సెస్ సిబ్బంది మేకకు నష్టపరిహారం ఇప్పిస్తామని తెలిపారు.



## ఘనంగా శ్రీ షిర్డీ సాయిబాబా 27వ వార్షికోత్సవ వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 27వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా తో పాటు ఆలయంలోని శ్రీ అయ్యప్ప స్వామి శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి వార్లకు స్థాపిత దేవత పూజలు హెూమాలు పూర్ణాహుతి శివకళ్యాణం అయ్యప్ప స్వామికి పడిపూజ అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు గుండయ్య శర్మ, గౌతమ్ శర్మ, జగన్నాథ్ శర్మ, దుభే లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి ఆలయ కమిటీ ప్రతినిధులు బొమ్మ కంటి భాస్కర్ గుప్తా, గంప ఆంజనేయులు గుప్తా, సుధాకర్ గుప్తా, రాజు గుప్తా, కందుకూరి రవి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాద వితరణలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాలరెడ్డి నందికిషన్ మండే శ్రీనివాస్ యాదవ్ తదితరులు స్వామివారలను దర్శించుకున్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు గొర్రెల మృతి



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నారాయణపూర్ రహదారి వైపు గొల్ల ఇండ్ల దగ్గర గురువారం విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మృతి చెందాయి. గెంటె రాములు కు చెందిన గొర్రెల గుంపు తన ఇంటి సమీపంలోని నారాయణపూర్ ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారిపై ఎర్తింగ్ వైరు స్ట్రీట్ లైట్ కోసం ఏర్పాటు చేశారు. వర్షం వలన ఎర్తింగ్ వైర్ కు విద్యుత్ రావడంతో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య బాధితులను పరామర్శించి సెస్ అధికారులకు సమాచారం అందించి విద్యుత్తు లైను సరి చేయించారు. బాధితుడు రాములను పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు అలాగే వెంకటాపూర్ గ్రామంలో పాండవుల నగేష్ కు చెందిన మూడు గొర్రెలు మృతి చెందినట్లు ఆయన తెలిపారు.



## విమర్శలు మానుకోండి అభివృద్ధికి సహకరించండి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డి పేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి జరిగినటువంటి అభివృద్ధి 16 నెలల కాలంలోనే అభివృద్ధితోపాటు భారీ ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి పాల్గొంటే మీకు ఏమిటి ఇబ్బందని అన్నారు. అధికారులు పిలిచిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ రారని వచ్చిన కే కే మహేందర్ రెడ్డి వచ్చి అభివృద్ధి పనులు చేస్తుంటే ఎందుకు విమర్శించడం అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపిస్తుంటే ఓర్వలేకనే ఆయనపై విమర్శించలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. మంత్రిగా ఉన్నప్పుడే పోలీసుల మధ్య వచ్చి వెళ్లిపోయేవాడని ఇప్పుడు ఆయనకు రావడం కుదరదని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సేవ చేస్తుందన్నారు. ప్రోటోకాల్ విమర్శలు మానుకొని రాష్ట్ర ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రోటోకాల్ పాటిస్తే ఇక్కడ కూడా ఎమ్మెల్యే కేటీఆర్ కు అదే ప్రోటోకాల్ వర్తిస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు కాళేశ్వరం అవినీతిలో నోటీసులు పంపిస్తే ఎందుకు భయపడుతున్నారని చట్టపరంగా ఎదుర్కోవాలన్నారు. చట్టానికి అందరూ సమానులే అన్నారు. ఇసుక విషయంలో జిల్లా కలెక్టర్ ఒక పాలసీ విధానం చేస్తున్నారని ఆ పాలసీ విధానంతో ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక అందించడం జరుగుతుందన్నారు. మంజూరులో లబ్ధిదారులకు ఇబ్బందులు ఉంటే మహిళా సంఘం నుండి లక్ష రూపాయల రుణం కూడా ఇప్పించడం జరుగుతుందన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి, నాయకులు గంట బుచ్చ గౌడ్, చెన్ని బాబు, బండారి బాల్ రెడ్డి, నంది కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో మహిళ మృతి

### ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 22 : బోయినిపల్లి మండలం నీలోజిపల్లి కి చెందిన ఎర్ర శోభ అనే మహిళ విద్యుత్ షాక్ తో గురువారం మరణించగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఏం ఏం సీ చైర్మన్ బోయినీ ఎల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,నాగుల వంశీ లు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పదవి కోసం ఎనిమిది దరఖాస్తులు

### గ్రామ శాఖ అధ్యక్షుల కోసం 127దరఖాస్తులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి

వాయిస్ టుడే ప్రతిది బోయినపల్లి మే 22: కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష పదవులకు 127 మంది దరఖాస్తు చేసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి తెలిపారు. బోయిన్పల్లి మండల కేంద్రంలోని చెన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుల నియమం కోసం 23 గ్రామాల నుండి 127 మంది అప్లికేషన్ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల కోసం 8 మంది దరఖాస్తు ఇచ్చినారు ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అబ్జర్వర్లు ఏం కే ఫక్రుద్దీన్ మరియు చైతన్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 23 గ్రామాలకు సంబంధించిన గ్రామ శాఖ అధ్యక్షుల దరఖాస్తు చేసినట్లు రమణ రెడ్డి తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులకు 8 మంది దరఖాస్తు చేశారన్నారు. ఇట్టి కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చొప్పదండి నియోజక వర్గంలో ఎవరికి ఏ కష్టం ఉందని తెలిపినా ... ఆదుకునే ఆపత్బాంధవుడు తూడి లచ్చయ్య

### ఆపద ఉంది అంటే చాలు తన వంతు ఆర్థిక సాయం అందిస్తాడు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 22 : మల్లాపూర్ వాస్తవ్యుడు తూడి లచ్చయ్య చొప్పదండి నియోజకవర్గం లో ఏక్కడ ఏ కష్టం ఉందని తెలిసిన ఆపద్బాంధవుడిలా తన వంతు ఆర్థిక సాయం అందజేసి ఆదుకునే గొప్ప వ్యక్తి . ఈ క్రమంలోనే గంగాధర మండలం ఉప్పర మల్యాల చెందిన బరిగే శ్రీనివాస్ క్రీడా కారుడిగా సుపరిచితుడు కాగా బరిగే శ్రీనివాస్ దురదృష్ట వశాత్తూ షుగర్ లెవెల్స్ ఎక్కువవడం వల్ల... బాడి ఆర్గాన్స్ దెబ్బతిని హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు .ఈ విషయం తూడి లచ్చన్న దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి పది వేయిల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ,కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముదం నగేష్ ,పిట్టల మనోహర్, రసూరి రవీందర్ ,విజేందర్ ,పల్లె గంగరాజు ,భీమ హరీష్, గుజేటి లక్ష్మీపతి, కోలేపాక వేణు, బైరి శ్రీనివాస్, తూడి శ్రీనివాస్ లు ఉన్నారు.



## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

జమ్మికుంట మే 22 (వాయిస్ టుడే): దళిత వైతాళికుడిగా పేరుగాంచిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం స్వతంత్ర రాకముందు నుండే 1906 నుండి 1930 వరకు అనేక సంఘ సంస్కరణలు చేపట్టి, ఆంధ్రా సభ అనే సంస్థను స్థాపించి, 23 దళిత మహిళల హాస్టల్ లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. అందులో భాగంగానే దళితుల అభ్యున్నతికి సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు, దళిత మహిళల అభ్యున్నతి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. నేటి యువతరం ఆయన చూపిన బాటలో నడిచి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్ , ఆర్.ఐ. భాస్కర్, సినియర్ అసిస్టెంట్ వాణి,టీపీబీ ఓ దీపికా, ఎస్ ఐ. మహేష్,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్,కుమార్, మొగిలయ్య, పాషా, కుమార్ ,రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 23 మే 2025

# ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించాలి

## రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు

ఖమ్మం , మే 22 ( వాయిస్ టుడే ): నిన్న దండకారణ్యం నారాయణపూర్, బస్తర్ లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అమరులైన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుఏబసవరాజ్ తో పాటు మరో 26 మంది ఎన్కౌంటర్ పైన సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయవిచారణ జరిపించాలని వివిధ రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు,మేధావులు ఈరోజు మంచి కంటి భవన్లో విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ప్రత్యామ్నాయ పౌర సమూహం నాయకులు కాకి భాస్కర్, రవి మారుత్, భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్,తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్,జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి,పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, తుడుం దెబ్బ నాయకులు రమణాల లక్ష్మయ్య, ప్రజా ఫ్రంట్ నాయకులు సంజీవరావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మావోయిస్టు పార్టీ మేము కాల్పుల విరమణ ప్రకటించాం. మేము శాంతి చర్చలకు రావడానికి సిద్ధంగా ఉన్నాం అని అడుగుతున్నారు.



కాల్పుల విరమణ లో ఉన్నవాళ్ల మీద యుద్ధం చేయడానికి ఎలా వస్తారు కచ్చితంగా ఇది ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా చేసిన హత్య. మధ్య భారత దేశంలో ఉన్న ఖనిజ సంపదంత అందరికీ సమానంగా చెందాలని అంటున్నారు. బడా కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టడానికి రాజ్యాంగ విరుద్ధంగా యుద్ధం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి నర మేదాన్ని సృష్టిస్తున్నారు.ఈ దేశ ప్రధానమంత్రి మోడీ,హోం మంత్రి అమిత్ షా నిన్న ఎన్కౌంటర్ పై స్పందించి మేము విజయం సాధించాం అని గొప్పగా చెప్పుకుంటున్నారు.ఇంత పెద్ద స్థాయి నాయకుడ్ని చంపడం చరిత్రలో జరగలేదని మాట్లాడుతున్నారు. దేశంలో జరుగుతున్న అనేక పరిణామాల పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మౌనంగా ఉండి ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులని, మావోయిస్టులని ఎన్కౌంటర్ పేరుతో చంపి తన వీరత్వాన్ని ప్రకటించుకుంటుంది. ఈ దేశంలో భాగమైన ఆదివాసుల పైన నరమేధాన్ని సృష్టించి కర్రగుట్టల ప్రాంతంలో జాతీయ జెండా ఎగురవేసి ఏదో సాధించామన్నట్లుగా సంబరాలు చేసుకుంటున్నారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి దేశ పౌరులను కాల్చి చంపితే ఇప్పటివరకు వాళ్లని పట్టుకోకుండా అక్కడ జాతీయ జెండాలు ఎగరేయలేదు. అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కేశవరావును నిర్దాక్షిణ్యంగా పట్టుకొచ్చి చిత్రహింసలు పెట్టి ఎన్కౌంటర్ పేరుతో హత్య చేసే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారు అన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యతిరేక పరిపాలన చేస్తున్న ఈ మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు.

## తెలంగాణకు జీవనాడి కాళేశ్వరం రాజకీయ కక్షతోనే కేసీఆర్‌పై కుట్రలు

### మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం , మే 22 ( వాయిస్ టుడే): కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి పథకమని, దీని నిర్మాణంలో అక్రమాలు జరిగాయనే నిందారోపణలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. దేశానికి గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాక ప్రజల దాహార్తి తీర్చిన ప్రాజెక్ట్ కాళేశ్వరం అని నామ వివరించారు. కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు సాధించి భారత దేశ నీటి పారుదల రంగంలో సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరగడంతో రైతులు మూడు పంటలు సాగుచేసే స్థితికి చేరుకున్నారన్నారు. ఈ ప్రాజెక్టు విశిష్టత గురించి తాను పలుమార్లు 17వ లోక్ సభ లో మాట్లాడటం జరిగిందని, దీనికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాల్సిన అవసరం గురించి వివరించానని ఒక ప్రకటనలో నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలో నీటి కొరత రాకుండా నదుల అనుసంధానం విషయంలో జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని తాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. రైతన్నల కడగండ్లు తీర్చిన కాళేశ్వరం ప్రాజెక్ట్ సృష్టికర్త కేసీఆర్ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని తక్కువచేసే ప్రయత్నాలు, కుట్రలను ప్రజలు ఏ మాత్రం అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు, ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు గర్వ కారణంగా నిలుస్తుందని నామ నాగేశ్వరరావు వివరించారు.



## గురుకులాలు మూసివేత సర్కారుకు తగదు

### వామపక్ష విద్యార్థి సంఘాల వినతి పత్రం

ఖమ్మం ,మే 22 ( వాయిస్ టుడే): రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ పరిధిలోని 12 గురుకులలో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేయాలని నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూసుమంచి బాలికలు సత్తుపల్లి బాలురు భద్రాచలం బాలికలు ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో కళాశాల మూసివేత నిర్ణయం తగదు అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 గురుకులాలు వెతివేయడం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమే అన్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలను ఎత్తివేలన ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ సంక్షేమ అధికారులు ఈ నిర్ణయాన్ని విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలతో పాటు కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



## బాధిత కుటుంబాలకు చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ఆర్సి, మే 22 ( వాయిస్ టుడే): మహిళ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.తిరుమలరావు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ జె.క్రిష్ణ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 7,99,000/- రూపాయల భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## జీవజాతి పరిరక్షణకు పాటుపడదాం జీవవైవిద్యాన్ని కాపాడుదాం..

### యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొడిమాల శ్రీనివాసరావు.



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 22: అంతర్జాతీయ జీవవైవిద్య దినోత్సవం సందర్భంగా చెట్లను నాటి మరియు వాటి పరిరక్షణ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొనిమాల శ్రీనివాసరావు ప్రారంభించరు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రకృతిలో ఏ జీవి ఒంటరిగా జీవించలేదని కావున ప్రకృతితో సామరస్యం తోనే సృష్టి సుస్థిర అభివృద్ధి జరుగుతుందని మానవుని అత్యాశ ,దురాశ ,వికృత చేష్టలతో సకల జీవరాసులలో తో సందడిగా ఉన్న సృష్టి ఆందోళనలతో అల్లోకొల్లలమైపోయితుందని, పచ్చదనంతో పరిడవిలే ప్రకృతి అందాలు కనుమరుగై, భూతాపంతో ధరిత్రి మొత్తము దారుణంగా వేడెక్కిపోతుంది. ఏ కాలంలో జరగవలసిన ఆ కాలంలో జరగక కాలాలన్నీ గతి తప్పిపోయి ప్రకృతి విలయతాండవం చేస్తుంది. ఇదంతా మానవుని స్వయంకృపరాధమే నివాసం మరియు ఆహారం కోసం పచ్చని చెట్లను నరకడం వల్ల ఆక్సిజన్ కరువై అలమటిస్తున్నాం, వాహనాల పొగ, ప్లాస్టిక్ అండ్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల కాలుష్యము మరియు భూతాపంతో హిమనీ నదాలు కరిగి కన్నీరుగా ప్రవహిస్తున్నాయి ఇవన్నీ మానవజాతి మొనగాడకే మరణ మృదంగా వాయిస్తున్నాయి .కావున భవిష్యత్ తరాల మనుగడ కోసం పర్యావరణ పరిరక్షణ చర్యలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఇందులో భాగంగా మొక్కలను పెంచి కాపాడాలని అంతరించిపోతున్న జీవజాతి పరిరక్షణకు పాటుపడి జీవవైవిద్యాన్ని కాపాడాలని ఈ సందర్భంగా కోరారు.




## పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్స మమత నుంచి మరిన్ని వైద్య సేవలు

### - మమత సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ

ఖమ్మం, మే 22 ( వాయిస్ టుడే) పేదల ముంగిటికి మోకాలు మార్పిడి చికిత్సను అందుబాటులోకి తీసుకు వచ్చామని అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి చికిత్సను అందిస్తున్నామని మమత వైద్య సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ తెలిపారు. ఇప్పటి వరకు ఆసుపత్రిలో 150 మందికి -అత్యంత విజయవంతంగా మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆమె తెలిపారు. 150 మోకాలు మార్పిడి శస్త్ర చికిత్స -విజయవంతంగా పూర్తయిన సందర్భంగా గురు వారం ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వైద్య బృందానికి జయశ్రీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ మమత వైద్య సంస్థల ద్వారా పేదలకు నిరంతరం వైద్య సాయం అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన అత్యాధునీక పద్ధతుల్లో మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను నిర్వహిస్తున్నామని పేదలకు అందుబాటులో కార్పొరేట్ సేవలను మమత అందిస్తుందని జయశ్రీ తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు మమత సంస్థ ద్వారా పేదలకు వైద్య సాయం అందిస్తున్నామని ఆమె తెలిపారు. మారిన పరిస్థితుల్లో రోగ నివారణ ఆర్థిక అంశాలతో ముడిపడినందున వీలైనంత మేర ఉచిత సేవలను -అందించేందుకు మమత సంస్థ ప్రయత్నిస్తుందని ఆమె తెలిపారు. ప్రముఖ మోకాలు శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వీరగంధం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్వహించిన 150 ఆపరేషన్లు నూటికి నూరు శాతం విజయవంతమయ్యాయని ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది -జరగలేదని ఆయన తెలిపారు. ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా శస్త్ర చికిత్స నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత వైద్య, విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ నరేన్, డాక్టర్ సాయి శిరణి, మమత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ, మమత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామస్వామి, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్, సర్జన్ డాక్టర్ బాలకృష్ణ, ఆసుపత్రి ఏవో టివి బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ లీగల్ మెట్రాలజీ వారోత్సవాలు

### వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమం




వరంగల్ ( వాయిస్ టుడే ) మే 22: అంతర్జాతీయ లీగల్ మెట్రాలజీ వారోత్సవాల్లో భాగంగా వినియోగదారుల మండలి మరియు లీగల్ మెట్రాలజీ శాఖ సంయుక్తంగా మంగళవారం వరంగల్ లోని భారత్ గ్యాస్ కంపెనీ, పెట్రోల్ బంక్ లు, ఎలక్ట్రిక్ షాపుల్లో వినయోగ దారుల కు చైతన్య కార్యక్రమాల ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ అజీజ్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ, వివిధ వ్యాపారాల్లో లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011 నిబంధనలను షాప్ యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని, వంటగ్యాస్ సిలిండర్ 14.2 బరువు సరిచూసుకోవాలని, పెట్రోల్ బంకుల్లో లీగల్ మెట్రాలజీ ముద్ర ఉన్న కొలతలలతో పెట్రోల్ సరి చూసుకోవాలని అన్నారు. ఎలక్ట్రిక్ షాపుల్లో నకిలీ ఎలక్ట్రిక్ వైర్లు, మీటర్లు, ఎలక్ట్రిక్ పొయ్యిలు, బల్బులు కొనుగోలు పట్ల వినియోగదారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్స్ పెక్టర్ అజీజ్ వివరించారు. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ, వంటగ్యాస్ వ్యాపారాల్లో వినియోగదారులకు అవగాహన లేని కారణంగా ధరలు, తూకంలో మోసపోతున్నారని, 5 కిలోల గ్యాస్ కు రు.593/,14.2 కిలోలకు రు. 924/,19 కిలోల కు రు. 2012/- ధరలు తెలియక ఎక్కువ ధరలు చెల్లించి మోసపోతున్నారని అన్నారు. ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ వస్తువులకు బి.ఐ.యస్. ముద్రలు ఉన్న వాటినే కొనుగోలు చేయాలని తెలిపారు. కాని వరంగల్ జిల్లాలో 90% బి ఐ యస్ లేని వస్తువులు అమ్మకం వల్ల ప్రమాదాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. వినియోగదారుల రాష్ట్ర సమాఖ్య అధ్యక్షుడు మాట్లాడుతూ, పెట్రోల్ డీజిల్ బంకుల్లో లీగల్ మెట్రాలజీ శాఖ నిరంతరం తనిఖీలు అవసరమని అన్నారు. నగరం లోని అనేక బంకులు బినామీ పేర్లతో నడుస్తున్నాయని, వినియోగదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శులు రావుల రంజిత్ కుమార్, నల్లా రాజేందర్, హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగరాజు సతీష్, శ్రీ రామోజు శ్రీనివాస్, నగర కార్యదర్శి దామెర శ్యాం లు పాల్గొన్నారు.

# ముదిగొండలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ముదిగొండ మండలం 22 వాయిస్ టుడే : గురువారం ముదిగొండ మండల పరిధిలోని పమ్మి రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారంతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే. రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి - సాగు ఖర్చును తగ్గించండి అని అలాగే అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి - నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి పంట మార్పిడిని పాటించండి - సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రశీదులను భద్రపరచండి- కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిదంగా డా. వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త సాగు నీటిని ఆదా చేయండి - బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి - పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ సామినేని. హరిప్రసాద్ మాట్లాడుతూ పంట వైవిధ్యకరణ చేపట్టాలని ముఖ్యంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ వెటర్నరీ డాక్టర్.అశోక్ మాట్లాడుతూ పశువుల పెంపకం మరియు పశుగ్రాసం ఏ విదంగా పెంచుకోవాలో రైతులకు తెలియపరిచారు. ఈ



కార్యక్రమం లో ఉద్యాన అధికారి విష్ణు మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగు పై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు మొగ్గు చూపాలని ఉద్యానవన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ నుండి విచ్చేసిన అరుణ జ్యోతి శాస్త్రవేత్తల సలహాలు సూచనలను పాటించి అధిక దిగుబడులను పొందాలని తెలిపారు అరుణ కుమారి వ్యవసాయ అధికారి, ఎఫ్ టి సి, ఖమ్మం రైతులు పత్తి మరియు వరి కొయ్యలను కాల్చడం పై అవగాహన మరియు విత్తనాలు కొన్నప్పటి రసీదు లను భద్రపరుచుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో ముదిగొండ, పమ్మి క్లస్టర్ రైతులు పాల్గొని వారి సమస్యలకు, సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి సమాధానాలను తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ రైతులు అవగాహన కార్యక్రమాలని సద్వినియోగ పరచు కావాలని మేలైన దిగుబడులు సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్,ఏఈఓ లిఖిత నాల్గవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థినులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.